





## శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ఉపాసన

ఏ దేవతనైనా ఉపాసన చేయటానికి ఆరు విభాగములు ఉంటాయి.

1. నిత్యపూజ
2. జపము
3. తర్పణములు
4. హోమము
5. మార్జనము
6. బ్రాహ్మణ భోజనము

## శ్రీ బాలా త్రిపుర సుందరీ నిత్య పూజ

1. **గురుధ్యానము**

   గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

   **గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,**

   **గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైఓం శ్రీ గురవే నమః.**

2. **గణపతి ధ్యానము**

   నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

   **శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,**

   **ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.**

3. **ఆచమనము**

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

**ఐం ఆత్మ తత్వాయ స్వాహా**

**క్లీం విద్యా తత్వాయ స్వాహా**

**సౌః శివ తత్వాయ స్వాహా**

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

**ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా**

4. **ప్రాణాయామము**

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహీ, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.

కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.

ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.

చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

5. **సంకల్పము**

కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

**మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాముద్దిశ్య, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా అనుగ్రహ సిద్ధ్యర్థ్యం, యథా శక్తి, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా నిత్య పూజాం కరిష్యే.**

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.

**షోడశోపచారములు**

**1. ధ్యానము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని, “**ఆయీ ఆనందవల్లీ ….**”అన్న ధ్యాన శ్లోకములను పఠించవలెను.

ఆయీ ఆనందవల్లీ అమృతకరతల్లీ, ఆదిశక్తి పరాయీ

మాయా మాయ స్వరూపీ స్ఫటిక మణి మయీ మాతంగీ షడంగీ

జ్ఞానీ జ్ఞాన స్వరూపీ నళిన పరిమళీ నాద ఓంకార యోగీ

యోగీ యోగసనస్థా భువనవశకరీ సౌందరీ ఈమ్ నమస్తే

బాలా మంత్రే కటాక్షీ మమ హృదయ సఖీ ముక్తభావా ప్రచండీ

వ్యాళీ యజ్ఞోపవీతే వికట కటి తటీ వీరశక్తి ప్రసాదీ

బాలే బాలేందు మౌళే మదగజ భుజ హస్తాభిషిక్తే స్వతంత్రీ

కాళీ త్వాం కాలరూపీ ఖగ గలనహృదీ, కారిణీం క్లీమ్ నమస్తే

మూలాధారే మహిమ్ని హతవహనయనీ మూలమంత్రీ త్రినేత్రీ

హారాః కేయూరవల్లీ అఖిల సుఖకరీ అంబికాయాః శివయా

వేదే వేదాంతరూపీ వితతనఘనతతీ వీరతంత్రీ భవానీ

శౌరీ సంసార యోనీ సకల గుణమయీ తేద్య శ్రీం సౌః నమస్తే

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

ఐం క్లీం సౌః సర్వమంత్రే మమ వర శుభకరీ అంగనా చేష్టితాయా

శ్రీం హ్రీం క్లీం బీజముఖ్యేః దినకర కిరణైః జ్యోతిరుపే శివాఖ్యే

హ్రీం హ్రీం హ్రూం హేమవర్ణే హిమకర కిరణా భాసమానేదుచూడే

క్షాం క్షీం క్షూం క్షౌమవాసే సకల జయకరీ శక్తి బాలే నమస్తే
**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయైనమః ధ్యాయామి"** అని చెబుతూ, అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన అక్షతలు ఉంచవలెను.

2. **ఆవాహనము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః ఆవాహయామి"** అని చెబుతూ, అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన అక్షతలు ఉంచవలెను.

3. **ఆసనము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి"** అని చెబుతూ అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము మీద అక్షతలు ఉంచవలెను.

4. **పాద్యము**

అమ్మవారి పాదములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః పాద్యం సమర్పయామి"** అని చెబుతూ, అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన, పుష్పముతో నీరు చల్లవలెను.

5. **అర్ఘ్యము**

అమ్మవారి హస్తములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః అర్ఘ్యం సమర్పయామి"** అని చెబుతూ, అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన పుష్పముతో నీరు చల్లవలెను.

6. **ఆచమనము**

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

అమ్మవారికి జలము తాగిస్తున్నట్లు భావన చేస్తూ,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః ఆచమనం సమర్పయామి"** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహమునకు చూపించి, ఆ జలమును మీరు స్వీకరించవలెను.

### 7. స్నానము

అమ్మవారికి స్నానము చేయిస్తున్నట్లు భావన చేస్తూ,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః స్నపయామి"** అని చెబుతూ, అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన, పుష్పముతో, నీరు లేదా పంచామృతమును చల్లుతూ, **"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం"** అను మంత్రమును 15 సార్లు జపించవలెను.

( పంచామృతము – ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, మరియు చక్కెరల మిశ్రమము)

### 8. వస్త్రము

అమ్మవారికి వస్త్రము సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడి చేతిలోకి పుష్పము లేదా అక్షతలు తీసుకుని

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః వస్త్రం సమర్పయామి / వస్త్రార్థం పుష్పం / అక్షతాన్ సమర్పయామి"** అని చెబుతూ, ఆ పుష్పమును అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన ఉంచవలెను.

### 9. ఆభరణము

అమ్మవారికి ఆభరణములు సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడిచేతిలోనికి పుష్పము లేదా అక్షతలు తీసుకుని,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః ఆభరణార్థే పుష్పం / అక్షతాన్ సమర్పయామి"** అని చెబుతూ ఆ పుష్పము లేదా అక్షతలను అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన ఉంచవలెను.

### 10. గంధము

అమ్మవారి మెడకు గంధము పూస్తున్నట్లు భావన చేస్తూ, పుష్పముతో గంధము తీసుకుని,

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

**“ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః గంధం సమర్పయామి”** అని చెబుతూ, అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన గంధము సమర్పించవలెను.

### 11. కుంకుమ

అమ్మవారికి కుంకుమ సమర్పించినట్లు భావన చేస్తూ,

**“ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః కుంకుమం సమర్పయామి”** అని చెబుతూ, అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహము పైన కుంకుమ సమర్పించవలెను.

ఇక్కడ పువ్వులు లేదా అక్షతలతో అమ్మవారికి పూజ చేయవలెను. పూజలో భాగంగా, శ్రీ బాలా త్రిపుర సుందరీ అష్టోత్తరం చదువవలెను.

## శ్రీ బాలా త్రిపుర సుందరీ అష్టోత్తరము

| | | | |
|---|---|---|---|
| 1. | ఓం | కల్యాణ్యై | నమః |
| 2. | ఓం | త్రిపురాయై | నమః |
| 3. | ఓం | బాలాయై | నమః |
| 4. | ఓం | మాయాయై | నమః |
| 5. | ఓం | త్రిపుర సుందర్యై | నమః |
| 6. | ఓం | సుందర్యై | నమః |
| 7. | ఓం | సౌభాగ్య వత్యై | నమః |
| 8. | ఓం | క్లీంకార్యై | నమః |
| 9. | ఓం | సర్వ మంగళాయై | నమః |
| 10. | ఓం | హ్రీంకార్యై | నమః |
| 11. | ఓం | స్కంద జనన్యై | నమః |
| 12. | ఓం | పరాయై | నమః |
| 13. | ఓం | పంచ దశాక్షర్యై | నమః |
| 14. | ఓం | త్రైలోక్యాయై | నమః |

15. ఓం మోహినాధీశాయై నమః
16. ఓం సర్వేశ్యై నమః
17. ఓం సర్వ రూపిణ్యై నమః
18. ఓం సర్వ సంక్షోభిణ్యై నమః
19. ఓం పూర్ణాయై నమః
20. ఓం నవ ముద్రేశ్వర్యై నమః
21. ఓం శివాయై నమః
22. ఓం అనంగ కుసుమాయై నమః
23. ఓం అనంగ భువనేశ్వర్యై నమః
24. ఓం అనంగాయై నమః
25. ఓం భువనేశ్వర్యై నమః
26. ఓం జప్యాయై నమః
27. ఓం స్తవ్యాయై నమః
28. ఓం శృత్యై నమః
29. ఓం నిత్యాయై నమః
30. ఓం నిత్య క్లిన్నాయై నమః
31. ఓం అమృతోద్భవాయై నమః
32. ఓం మోహిన్యై నమః
33. ఓం పరమాయై నమః
34. ఓం ఆనంద దాయై నమః
35. ఓం కామేశ్యై నమః
36. ఓం తరుణాయై నమః
37. ఓం కళాయై నమః
38. ఓం కళావత్యై నమః
39. ఓం భగవత్యై నమః

40. ఓం పద్మ రాగ కిరీటిన్యై నమః

41. ఓం సౌగంధిన్యై నమః

42. ఓం సరిద్వేణ్యై నమః

43. ఓం మంత్రిణ్యై నమః

44. ఓం మంత్ర రూపిణ్యై నమః

45. ఓం తత్వ త్రయ్యై నమః

46. ఓం తత్వ మయై నమః

47. ఓం సిద్ధాయై నమః

48. ఓం త్రిపుర వాసిన్యై నమః

49. ఓం శ్రియై నమః

50. ఓం మత్యై నమః

51. ఓం మహా దేవ్యై నమః

52. ఓం కౌళిన్యై నమః

53. ఓం పరా దేవతాయై నమః

54. ఓం కైవల్య రేఖాయై నమః

55. ఓం వశిన్యై నమః

56. ఓం సర్వేశ్యై నమః

57. ఓం సర్వ మాతృకాయై నమః

58. ఓం విష్ణు స్వస్రే నమః

59. ఓం దేవ మాత్రే నమః

60. ఓం సర్వ సంపత్ప్రదాయిన్యై నమః

61. ఓం కింకర్యై నమః

62. ఓం మాత్రే నమః

63. ఓం గీర్వాణ్యై నమః

64. ఓం సురాపానాను మోదిన్యై నమః

65. ఓం ఆధారాయై నమః

66. ఓం హితపత్నీక్యై నమః

67. ఓం స్వాధిష్ఠాన చక్రాయై నమః

68. ఓం అనాహతాబ్జ నిలయాయై నమః

69. ఓం మణిపూర సమాశ్రయాయై నమః

70. ఓం ఆజ్ఞాయై నమః

71. ఓం పద్మాసీనాయై నమః

72. ఓం విశుద్ధ స్థల సంస్థితాయై నమః

73. ఓం అష్ట త్రింశత్కళాయై నమః

74. ఓం సుషుమ్నాయై నమః

75. ఓం చారుమధ్యమాయై నమః

76. ఓం యోగీశ్వర్యై నమః

77. ఓం ముని ధ్యేయాయై నమః

78. ఓం పరబ్రహ్మ స్వరూపిణ్యై నమః

79. ఓం చతుర్భుజాయై నమః

80. ఓం చంద్రచూడాయై నమః

81. ఓం పురాణాగమ రూపిణ్యై నమః

82. ఓం ప్రణవిన్యై నమః

83. ఓం మహా విద్యాయై నమః

84. ఓం పంచ ప్రణవ రూపిణ్యై నమః

85. ఓం భూతేశ్వర్యై నమః

86. ఓం భూతమయ్యై నమః

87. ఓం పంచాశద్వర్ణ రూపిణ్యై నమః

88. ఓం షోడశ్యై నమః

89. ఓం కామాక్ష్యై నమః

90. ఓం దశ మాతృకాయై నమః

91. ఓం ఆధార శక్త్యై నమః

92. ఓం తరుణ్యై నమః

93. ఓం లక్ష్మ్యై నమః

94. ఓం త్రిపుర భైరవ్యై నమః

95. ఓం శాంభవ్యై నమః

96. ఓం సచ్చిదానందాయై నమః

97. ఓం సచ్చిదానంద రూపిణ్యై నమః

98. ఓం మాంగళ్య దాయిన్యై నమః

99. ఓం మాన్యాయై నమః

100. ఓం సర్వమంగళ కారిణ్యై నమః

101. ఓం యోగ లక్ష్మ్యై నమః

102. ఓం భోగ లక్ష్మ్యై నమః

103. ఓం రాజ్య లక్ష్మ్యై నమః

104. ఓం త్రికోణగాయై నమః

105. ఓం సర్వ సౌభాగ్య సంపన్నాయై నమః

106. ఓం సర్వ సంపత్తిదాయిన్యై నమః

107. ఓం నవకోణ పుర వాసిన్యై నమః

108. ఓం బిందుత్రయ సమన్వితాయై నమః

**II ఇతి శ్రీ బాలా త్రిపుర సుందరీ అష్టోత్తర శతనామావళి సమాప్తం II**

**12. ధూపము**

అగరువత్తి వెలిగించి, జ్వాల ఆపివేసి,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః ధూపమాఘ్రాపయామి"** అని చెబుతూ, అమ్మవారికి ధూపం చూపించవలెను.

### 13. దీపము

దీపమును చేతిలోనికి తీసుకుని, హృదయ స్థానము కంటే పైకి ఉండేటట్లుగా పట్టుకుని,

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః దీపం సమర్పయామి"** అని చెబుతూ, అమ్మవారికి దీపం చూపించవలెను.

### 14. నైవేద్యము

ఒక పళ్లెములో పళ్లు / పక్వాన్నములు (అప్పుడే వండిన పదార్థములు) నైవేద్యముగా ఉంచి, ఆ పళ్లెము చుట్టూ ప్రదక్షిణంగా (ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

**ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్**

**ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం**

తరువాత, **అమృతమస్తు** అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.

తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను

**అమృతో పస్తరణమసి, సత్యంత వర్తేన పరిషించామి** (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

**అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి** (రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః నైవేద్యం సమర్పయామి"** అని చెప్పి, తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు అమ్మవారికి నైవేద్యమును సమర్పించవలెను.

**ఓం ప్రాణాయ స్వాహా**

**ఓం అపానాయ స్వాహా**

**ఓం వ్యానాయ స్వాహా**

**ఓం ఉదానాయ స్వాహా**

**ఓం సమానాయ స్వాహా**

**ఓం బ్రహ్మణే స్వాహా**

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, అమ్మవారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణతో నీటిని తీసుకుని,

**మధ్యే మధ్యే పానీయం సమర్పయామి** అని చెబుతూ, ఉద్ధరిణ లోని నీటిని అమ్మవారికి చూపించి , ఆ జలమును మీరు స్వీకరించవలెను.

- తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా (కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, **అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి** అని చెప్పవలెను.
- అమ్మవారి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, **హస్తౌ ప్రక్షాళయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారి కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, **పాదౌ ప్రక్షాళయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, **ఆచమనీయం సమర్పయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

### 15. మంత్ర పుష్పము

పుష్పములు లేదా అక్షతలు చేతిలోనికి తీసుకుని,

**ఓం త్రిపుర సుందరీ విద్మహే కామేశ్వరీచ ధీమహి, తన్నో దేవి ప్రచోదయాత్.**

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః మంత్రపుష్పం సమర్పయామి"**

అని చెప్పి తరువాత ఆ పుష్పములు లేదా అక్షతలను అమ్మవారి చిత్రము / యంత్రము / విగ్రహముపైన ఉంచవలెను.

### 16. నీరాజనము

హారతి కర్పూరం వెలిగించి అమ్మవారికి చూపిస్తూ క్రింది మంత్రములను చెప్పవలెను.

**"ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః నీరాజనం సమర్పయామి"**

- ఇక్కడ హారతి పాట పాడవచ్చును.

- తరువాత పళ్లెములో ఒక చుక్క నీటిని విడువ వలెను.
- హారతి యొక్క ఉష్ణాన్ని (వేడిని) రెండు చేతులతోటి కళ్లకు అద్దుకుంటూ, "**రక్షాం ధారయామి**" అని చెప్పవలెను.
- చివరిగా, కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని, ఆ అక్షతల పైనుండి సన్నని ధార వలె నీటిని పోయాలి. నీరు మరియు అక్షతలు – మధ్య వేలు మరియు ఉంగరం వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక పళ్లెం లోకి ప్రవహించాలి. ఇలా చేస్తూ క్రింది మంత్రం చెప్పాలి.

  **"మంత్ర హీనం, క్రియా హీనం, భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం పరమేశ్వరీ, యత్ పూజితం మయా దేవి పరిపూర్ణం తదస్తుతే. అనయా మయా కృత శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా నిత్య పూజా సర్వం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా అర్పణమస్తు."**
- **ఓం పూర్ణమథః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే**

  **ఓం శాంతిః శాంతిః శాంతిః**

## శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా మంత్ర జపము

శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా మూలమంత్రమును గురుదీక్ష తీసుకున్న తరువాత ఆ మంత్రమును నిర్ణీత సంఖ్యలో, నిర్ణీత ప్రదేశమునందు, నిర్ణీత సమయములో జపించవలెను. అక్షర లక్షలు జపం చేయవలెనను నియమం ప్రకారం, బాలా మంత్రమును 6 లక్షల సార్లు జపించవలెను.

## శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా తర్పణములు

బాలా తర్పణములు బాలా యంత్రమునకు గానీ, లేదా, నేరుగా రెండవ చక్రమునకు గానీ చేయవచ్చును.

గణపతి ప్రార్థన, ఆచమనము, ప్రాణాయామము యథావిధిగా చేసిన తరువాత,

సంకల్పము

మమోపాత్త దురిత క్షయ ద్వారా శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాముద్దిశ్య, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ప్రీత్యర్థం, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా తర్పణం కరిష్యే.

**మూలమంత్రము**

1. ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(12 సార్లు చేయవలెను)

**<u>మంత్రాక్షరములు</u>**

2. ఐం స్వాహా తర్పయామి నమః

   ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

   (రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

3. క్లీం స్వాహా తర్పయామి నమః

   ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

   (రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

4. సౌః స్వాహా తర్పయామి నమః

   ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

   (రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

5. సౌః స్వాహా తర్పయామి నమః

   ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

   (రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

6. క్లీం స్వాహా తర్పయామి నమః

   ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

   (రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

7. ఐం స్వాహా తర్పయామి నమః

   ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

   (రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

   (మంత్రాక్షరములతో 72 తర్పణములు పూర్తి అయినవి)

**<u>స్వాధిష్ఠాన బీజాక్షరములు(ఆరోహణ క్రమము)</u>**

8. బం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

9. భం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

10. మం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

11. యం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

12. రం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

13. లం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

( స్వాధిష్ఠాన బీజాక్షరములు, ఆరోహణ క్రమముతో 72 తర్పణములు పూర్తి అయినవి)

**(స్వాధిష్ఠాన బీజాక్షరములు, అవరోహణ క్రమము)**

14. లం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

15. రం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

16. యం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

17. మం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

18. భం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

19. బం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

( స్వాధిష్ఠాన బీజాక్షరములు, అవరోహణ క్రమముతో 72 తర్పణములు పూర్తి అయినవి)

**(నమస్కారములు)**

20. శ్రీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

21. బా స్వాహా తర్పయామి నమః

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

22. లా స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

23. త్రి స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

24. పు స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

25. ర స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

26. సుం స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

27. ద స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

28. రి స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

(నమస్కార మంత్రములతో 108 తర్పణములు పూర్తి అయినవి)

**<u>నవయోగినీ మంత్రములు</u>**

29. ప్రకట యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

30. గుప్త యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

31. గుప్త తర యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

32. సంప్రదాయ యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

33. కులోత్తీర్ణ యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

34. నిగర్భ యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

35. రహస్య యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

36. అతి రహస్య యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

37. పరాపర అతి రహస్య యోగినీ స్వాహా తర్పయామి నమః

ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా తర్పయామి నమః

(రెండు మంత్రములూ కలిపి 6 సార్లు చేయవలెను)

(నవయోగినీ దేవతల మంత్రములతో 108 తర్పణములు పూర్తి అయినవి)

| | |
|---|---|
| మూలమంత్రము | – 12 |
| మూల మంత్రాక్షరములు | – 72 |
| స్వాధిష్ఠాన బీజాక్షరములు (ఆరోహణ) | – 72 |
| స్వాధిష్ఠాన బీజాక్షరములు (అవరోహణ) | – 72 |
| నమస్కార మంత్రములు | – 108 |
| నవ యోగినీ మంత్రములు | – 108 |
| మొత్తము 12+72+72+72+108+108 | = 444 తర్పణములు |

తీర్థ స్వీకరణము

ఆయురారోగ్యం ఐశ్వర్యం బలం పుష్టిర్ మహద్ యశః

కవిత్వం భుక్తి ముక్తీచ బాలా త్రిపుర సుందరీం తర్పణాత్

అని చెప్పి, ఎడమ చేతి ఉంగరం వేలితో ఒక చుక్క తీర్థ జలమును గురుస్థానమున సమర్పించి, తరువాత, పై పెదవికి తగులకుండా తీర్థము స్వీకరించవలెను.

## <u>శ్రీ బాలా త్రిపుర సుందరీ లఘు హోమ విధి</u>

( ఈ హోమ విధి, పరశురామ కల్ప సూత్రం ప్రకారం వివరించబడినది)

1. **గురు ధ్యానం**

ఈ శ్లోకం రెండు సార్లు చదవాలి.

**గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**

**గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః**

(లేదా మీకు గురు మంత్రం ఉంటే ఆ గురుమంత్రం రెండు సార్లు చదవాలి)

2. **గణపతి ధ్యానం**

4 సార్లు చదవాలి.

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం,**

**ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే.**

(లేదా గణపతి మంత్రాన్ని 4 సార్లు చదవాలి)

3. **ఆచమనం**

ఉద్ధరిణతో కుడిచేతిలో నీళ్లు పోసుకుని, ఒక్కొక్కసారి

**ఐం ఆత్మ తత్వాయ స్వాహా**

**క్లీం విద్యా తత్వాయ స్వాహా**

**సౌః శివ తత్వాయ స్వాహా**

అని ఇలా మూడు సార్లు ఆచమనం (నీళ్లను పై పెదవికి తగలకుండా తాగడం) చేసి,

**ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా**

అని కొంచెం నీళ్లు కుడి చేతిలో పోసుకుని ఒక పళ్లెం లోకి వదిలిపెట్టాలి.

4. **ప్రాణాయామం**

గాయత్రీ మంత్రము

**ఓం భూర్భువః సువః తత్సవితుర్వరేణ్యం**

**భర్గో దేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్.**

ఎడమ నాసికా రంధ్రాన్ని కుడి ఉంగరం వ్రేలితో మూసి, కుడి నాసికా రంధ్రం ద్వారా

గాలిని పీలుస్తూ

గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (పూరకం)

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

ఇప్పుడు కుడి నాసికను కూడా బొటన వ్రేలితో మూసి గాలిని పూర్తిగా బంధించి గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మనసులో చదవాలి (కుంభకం)

ఎడమ నాసికా రంధ్రాన్ని తెరిచి గాలిని బయటకు వదులుతూ(కుడి నాసికను మూసే వుంచాలి) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో దవాలి (రేచకం)

బయట గాలిని బంధించి గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (బహిః కుంభకం)

ఇప్పుడు కుడి నాసికా రంధ్రాన్ని కుడి బొటనవ్రేలితో మూసి ఎడమ నాసికా రంధ్రం ద్వారా గాలిని పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (పూరకం)

ఇప్పుడు ఎడమ నాసికను కూడా ఉంగరం వ్రేలితో మూసి గాలిని పూర్తిగా బంధించి, గాత్రీ మంత్రాన్ని రెండు సార్లు మనసులో చదవాలి (కుంభకం)

కుడి నాసికా రంధ్రాన్ని తెరిచి గాలిని బయటకు వదులుతూ (ఎడమ నాసికను మూసే ఉంచాలి) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (బహిః కుంభకం)

5. **సంకల్పము**

అక్షతలు మీ కుడి చేతి పిడికిలిలోకి తీసుకొనవలెను. తరువాత, ఆ కుడి చేతిని ఎడమ అరచేతిపై ఉంచండి. ఈ రెండు చేతులను మీ కుడి తొడపై ఉంచి, ఈ క్రింది విధముగా సంకల్పము చెప్పవలెను.

**మమ ఉపాత్ సమస్త దురిత క్షయ ద్వారా ,శ్రీ బాలా త్రిపుర సుందరీ ప్రీత్యర్థం లఘు మార్గేన శ్రీ బాలా త్రిపుర సుందరీ హోమం కరిష్యే.**

అని చెప్పి, చేతిలో ఉన్న అక్షతలు పళ్లెంలో వదిలిపెట్టాలి.


(బియ్యం, పసుపు, ఒక చుక్క నెయ్యి కలిపి, అక్షతలు తయారు చేసుకోవాలి.)

6. **అగ్ని ముఖం**

తూర్పు ముఖంగా కూర్చొని, హోమ కుండంలో బియ్యపు పిండి ని వేసి, చతురస్రాకారములో సర్దవలెను.

ఆ చతురస్రములో అగరవత్తు తో కానీ, లేదా దర్భతో కానీ 6 రేఖలను, ఈ క్రింది మంత్రములను వల్లె వేస్తూ, గీయ వలెను.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org




**1. ఓం బ్రహ్మణే నమః**

**2. ఓం యమాయ నమః**


**3. ఓం సోమాయ నమః**

**4. ఓం రుద్రాయ నమః**

**5. ఓం విష్ణవే నమః**

**6. ఓం ఇంద్రాయ నమః**

9 సమిధలు లేదా ఎండు కొబ్బరి ముక్కలను త్రికోణాకారములో అమర్చవలెను. ఈ చిత్రములో చూపినట్లు (1) కోణము పడమట దిక్కునకు ఉండవలెను. ఆ త్రికోణము మధ్యలో ఒక కర్పూరం బిళ్ల ను ఉంచవలెను.




**<u>అగ్ని ప్రజ్వలనం</u>**

**ఇప్పుడు గాయత్రీ మంత్రము చెపుతూ, కొంచెము కర్పూరము వేరొక పళ్లెములో వెలిగించి, ముఖమునకు సమాంతరముగా ఎత్తి పట్టుకొని, దాని సహాయముతో త్రికోణములోని కర్పూరమును వెలిగించవలెను.**

మరి కొన్ని సమిధలను వేస్తూ అగ్ని ని తయారు చేయవలెను.

7. **అగ్ని దేవతా ఆవాహన**

మీ కుడి చేతిలో అక్షతలను పట్టుకొని, ఈ క్రింది మంత్రము చెప్పవలెను.

**అగ్నిం దూతమ్ వృణీమహే హోతారం విశ్వ వేదసమ్ । అస్య యజ్ఞస్య సుక్రతుం । రాం రీం రుం రైం రౌం రః రమలవరయూం అగ్ని మండలాయ నమః అగ్నిమ్ ఆవాహయామి**

అగ్ని దేవతకు ఉపచార పూజ

- **అగ్ని దేవతా ప్రీత్యర్థం గంధం సమర్పయామి ( అగ్ని దేవతకు గంధము సమర్పించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం పుష్పం సమర్పయామి ( అగ్ని దేవతకు పుష్పము సమర్పించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం అక్షతాం సమర్పయామి ( అగ్ని దేవతకు అక్షతలు సమర్పించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం ధూపం ఆఘ్రాపయామి ( అగరువత్తులు వెలిగించి, అగ్ని దేవతకు ధూపము సమర్పించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం దీపం దర్శయామి (అగ్ని దేవతకు దీపమును చూపించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం నైవేద్యం నివేదయామి**

డ్రై ఫ్రూట్స్ లేదా చక్కెర పలుకులను నైవేద్యం గా సమర్పించవలెను. ( నిత్య పూజలో చెప్పబడిన విధానమును అనుసరించవలెను)

8. **ప్రధాన హోమ దేవత ఆవాహన(ఇక్కడ శ్రీ బాలా త్రిపుర సుందరి)**

**ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం అను బాలా త్రిపుర సుందరీ** మంత్రమును ఆరు సార్లు పఠిస్తూ, అగ్నిలో అక్షతలు వేసి, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాం ఆవాహయామి అని చెప్పి,

శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతను ఆవాహనం చేయవలెను.

ప్రధాన హోమదేవతకు ఉపచార పూజ (ఇక్కడ శ్రీ బాలా త్రిపుర సుందరి)

- **ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతాయై నమః ఆవాహయామి.(అక్షతలు సమర్పించవలెను.)**
- **ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ప్రీత్యర్థం గంధం సమర్పయామి.(గంధము సమర్పించవలెను.)**
- **ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ప్రీత్యర్థం అక్షతాన్ సమర్పయామి.( అక్షతలు సమర్పించవలెను.)**
- **ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ప్రీత్యర్థం పుష్పం సమర్పయామి. ( పుష్పము సమర్పించవలెను.)**
- **ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ప్రీత్యర్థం ధూపం సమర్పయామి. ( అగరువత్తులు వెలిగించి, ధూపము సమర్పించవలెను.)**
- **ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ప్రీత్యర్థం దీపం సమర్పయామి. ( దీపము చూపించవలెను.)**
- **ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా ప్రీత్యర్థంనైవేద్యం నివేదయామి.**

( ఒక పళ్లెములో డ్రై ఫ్రూట్స్ లేదా చక్కెర పలుకులు ఉంచి, ప్రదక్షిణంగా నీళ్లను చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

ఓం భూర్భువస్సువః తత్సవితుర్ వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్, ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువఃస్సువరోం

నైవేద్యం పై ఒక చుక్క నీరు చల్లి, అమృతమస్తు అని అనవలెను. తరువాత ప్రదక్షిణంగా నీళ్లను నైవేద్యం చుట్టూ చల్లుతూ,

**అమృతోపస్తరణమసి సత్యంత్వర్తేన పరిషించామి (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)**

**అమృతోపస్తరణమసి ఋతంతా త్వర్తేన పరిషించామి ( రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)**

అని చెప్పి,

ముద్రలతో మంత్రాలను చదువుతూ అమ్మవారికి నైవేద్యం సమర్పించవలెను.(అనగా ఇక్కడ హోమగుండంలో వేయవలెను.)

- **ఓం ప్రాణాయ స్వాహా**
- **ఓం అపానాయ స్వాహా**
- **ఓం వ్యానాయ స్వాహా**
- **ఓం ఉదానాయ స్వాహా**
- **ఓం సమానాయ స్వాహా**
- **ఓం బ్రహ్మణే స్వాహా**

అంటూ నైవేద్యం సమర్పించాక, అమ్మ వారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ,

**మధ్యే మధ్యే పానీయం సమర్పయామి**

అని మంత్రము చదువుతూ, ఒక ఉద్ధరిణ శుద్ధోదకం( మంచి నీరు ) సమర్పించవలెను.

తరువాత, నైవేద్యం పెట్టిన పళ్లెము చుట్టూ నీటిని అపసవ్య దిశలో చల్లుతూ,

**అమృతమస్తు అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి** అని మంత్రము చెప్పవలెను.

**హస్తౌ ప్రక్షాళయామి.**

అని మంత్రము చదువుతూ, స్వామి వారి హస్త కమలములను కడుగుతున్నట్లు భావన చేస్తూ, ఒక పుష్పముతో వద్ద నీళ్లు చల్ల వలెను.

**పాదౌ ప్రక్షాళయామి.**

అని మంత్రము చదువుతూ, స్వామి వారి పాద పద్మములను కడుగుతున్నట్లు భావన చేస్తూ, ఒక పుష్పముతో నీళ్లు చల్ల వలెను.

9. **ఆజ్య సంస్కారం**

రెండు దర్భలను కుడి చేతిలో పట్టుకొని పాత్రలో ఉన్నటువంటి నెయ్యిని తాకిస్తూ **ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం** అను మంత్రమును 7 సార్లు చదువవలెను.

తరువాత, ఆ దర్భలను నేతి పాత్ర క్రింద కొసలు ఉత్తర దిశగా ఉండేటట్లు ఉంచాలి.

10. **ప్రధాన హోమము**

గమనికః స్వాహా అన్నపు మాత్రమే నెయ్యి లేదా మరేదైనా ఆహుతిని (పేలాలు, 108 రకాల వన మూలికలు) అగ్నిలో సమర్పించవలెను.

(1) **గురువునకు 2 ఆహుతులు**

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**

**గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః స్వాహా**

( 2 సార్లు ఈ మంత్రము చెపుతూ, ఆహుతులు సమర్పించవలెను.)

(2) **గణపతికి 4 ఆహుతులు**

**ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వరవరద సర్వజనంమే వశ మానయ స్వాహా స్వాహా**

( 4 సార్లు ఈ మంత్రము చెపుతూ, ఆహుతులు సమర్పించవలెను.)

(3) **హోమ దేవతకు 108 ఆహుతులు**

**ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం స్వాహా**

(108 సార్లు ఈ మంత్రము చెపుతూ, ఆహుతులు సమర్పించవలెను.)

11. **పూర్ణాహుతి**

12 ఖర్జూరాలు లేదా ఫలము లేదా ఒక ఎండు కొబ్బరికాయ తీసుకుని, 12 సార్లు నెయ్యిని వేసి, ఈ క్రింది మంత్రమును చదువుతూ అగ్నికి సమర్పించవలెను.

**ఇతఃపూర్వం ప్రాణ బుద్ధి దేహ ధర్మ అధికారతః జాగృత్ స్వప్న సుషుప్తి అవస్థాసు మనసా వాచా కర్మణా హస్తాభ్యాం పద్భ్యాం ఉదరేణ శిశ్నా యోన్యా యత్ స్మృతం యదుక్తం యత్కృతం తత్సర్వం బ్రహ్మార్పణం భవతు స్వాహా**

పాత్రలో మిగిలిన నెయ్యిని ఈ క్రింది మంత్రము చదువుతూ అగ్ని దేవతకు సమర్పించవలెను.

**ఓం పూర్ణమథః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే.**

గాయత్రీమంత్రమును జపిస్తూ, 3 సార్లు అగ్ని చుట్టూ ప్రదక్షిణ చేయవలెను.

అగ్నిలోనుంచి కొంచం విభూతిని ఒక సమిధ సహాయంతో తీసుకుని, నెయ్యిలో కలిపి, మీ నుదిటి మీద ధరించి, ఇతరులకు కూడా ఇవ్వవలెను.

12. **అగ్ని ఉద్యాపన**

మీ అరచేతులు పైకి చూపుతూ, అగ్నిని చూస్తూ ఈ క్రింది మంత్రాన్ని చదువవలెను. తరువాత, ఆ శక్తిని మీలోకి తీసుకుంటున్నట్లు ముద్రలను చూపిస్తూ మీలోకి తీసుకొనవలెను.

**హృత్పద్మ కర్ణికా మధ్యే శివేన సహ శంకరి, ప్రవిశత్వం మహాదేవి సర్వ ఆవరణై సహ చిదగ్నిమ్ దేవతాంశ్చ ఆత్మని యథా స్థానం ప్రవేశయామి**

తరువాత చేతులు జోడించి ఈ క్రింది మంత్రమును చెప్పవలెను.

**శోభనార్థే పునరాగమనాయచ.**

క్రింది మంత్రాన్ని పఠిస్తూ, మీ కుడి చేతిలో అక్షతలను తీసుకొని, సన్నని ప్రవాహంలా నీరు పోయాలి. నీరు మరియు అక్షతలు , మధ్య మరియు ఉంగరాల వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక ప్లేట్ లోకి ప్రవహించాలి.

మంత్రహీనం క్రియా హీనం భక్తి హీనం శ్రద్ధా హీనం ద్రవ్య హీనం పరమేశ్వరీ,

యత్పూజితం మయా దేవి పరిపూర్ణం తదస్తుతే

అనయా మయాకృత ఏతత్ హోమఫలేన, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా సంపూర్ణ అనుగ్రహ సిద్ధ్యర్థం, సర్వం, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా అర్పణమస్తు.

**శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా మంత్ర మార్జనము**

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతా మంత్రముతో తర్పణ జలమును మార్జనము చేసుకొన వలెను (అనగా, పుష్పముతో తన మీద చల్లుకోవలెను).

## బ్రాహ్మణ భోజనము

పై నాలుగు విభాగములు పూర్తి అయిన తరువాత, బ్రాహ్మణులకు భోజనము చేయించవలెను.

ఈ విధముగా శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవతను ఉపాసన చేస్తూ, ప్రతి నిత్యమూ నిత్యపూజ, జపము, తర్పణములు నిర్వహిస్తూ, వీలైనప్పుడల్లా, హోమము, మార్జనము, బ్రాహ్మణ భోజనములను నిర్వహిస్తూ, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవత యొక్క కృపను పొందవచ్చును.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org